క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ

పోరుమామిళ్ల: విద్యార్థి మేనిఫెస్టోకు సంబంధించిన వాల్‌పోస్టర్లు శనివారం పోరుమామిళ్లలో ఏబీవీపీ నాయకులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ఈనెల 5న తిరుపతిలో ఏబీవీపీ మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. మేనిఫెస్టో సభకు విద్యార్థులందరూ రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రసాద్, అలీ బాష, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

5న ఆలయ వార్షికోత్సవం

మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీలోని తిమ్మాయపల్లెలో ఈ నెల 5న పెద్దమ్మతల్లి ఆలయ 14వ ప్రతిష్ట వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా 5న ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, రుద్ర హోమం, ఆయూష్‌హోమం, చండీ హోమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు కోరారు.

కడపకు వెళ్లి పింఛన్ అందజేత


ఆసుపత్రిలో ఉన్న మునెమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీరు బాషా

చాపాడు: మండలంలోని అయ్యావారిపల్లె గ్రామానికి చెందిన వితంతువు రాజుల మునెమ్మ గుండె సంబంధిత వ్యాధితో కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న అయ్యావారిపల్లె గ్రామ సచివాలయ వలంటీరు బాషా శనివారం కడపలోని ఆసుపత్రికి వెళ్లి ఆమె నుంచి వేలి ముద్రలను తీసుకుని పింఛన్ డబ్బులు అందజేశారు. ఆపదలో ఉన్నప్పటికీ వలంటీరు ఆసుపత్రికి వచ్చి పింఛన్ ఇవ్వటం చాలా పట్ల లబ్ధిదారురాలు ఆనందం వ్యక్తం చేసింది.

ఆకట్టుకున్న హరికథ కాలక్షేపం


హరికథ చెబుతున్న అనసూయ భాగవతారాణి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శనివారం హరికథ సప్తాహంలో భాగంగా తిరుపతికి చెందిన ఆల్ ఇండియా రేడియో, టీవీ హరికథకులు అనసూయ భాగవతారాణి ప్రదర్శించిన భీష్మ ప్రతిజ్ఞ హరికథ కాలక్షేపం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, అన్నమయ్య కళాపీఠం వ్యవస్థాపకుడు యడవల్లి రమణయ్య భాగవతార్, భక్తులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలం కేటాయించాలి

గోపవరం : అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలం కేటాయించాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి పోరం రాష్ట్ర కన్వీనర్ ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మండల కాంప్లెక్స్ సమీపంలో 1624 సర్వేనెంబరులో ప్రభుత్వ భూమిలో పేదల చేత గుడిసెలు వేయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు, తెలుగుగంగ ప్రాజెక్టు కింద ముంపునకు గురైన నాలుగు మండలాలకు సంబంధించిన వారు బద్వేలు పట్టణానికి వలస రావడంతో విస్తారంగా జనాభా పెరుగుదలకు కారణమైందని, అందుకు తగ్గట్టుగా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి పోరం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, జకరయ్య, సభ్యులు పాల్గొన్నారు.

మనోధైర్యమే విజయానికి పునాదులు


మాట్లాడుతున్న జిల్లా సమగ్రశిక్ష పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కలసపాడు : ఆత్మవిశ్వాసం, మనోధైర్యమే విజయానికి పునాదులు అని జిల్లా సమగ్రశిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటివేషనల్ క్లాసుల ద్వారా మనోధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగిస్తున్నామని, నిజ జీవితంలో విద్యార్థులు రాణించాలంటే మార్కులే ప్రామాణికం కాదని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం ప్రయత్నం చేయాలని, కృషి, తపన, ఆసక్తి ఉంటే సాధించలేదని ఏదీ లేదన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మార్కారెడ్డి, సెక్టోరియల్ అధికారి దశరథరామ్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు పి.రమణారెడ్డి, ప్రిన్సిపల్ బేబీ సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి చేయాలి

- రూ.8.50 కోట్లతో హనుమత్ లింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి
- ముక్తిరామలింగేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం


ముక్తి రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్: ముక్తిరామలింగేశ్వరస్వామి, హనుమత్ లింగేశ్వర్వామి ఆలయాల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా మార్తల రాజారెడ్డి, ధర్మకర్తలుగా సన్నుతి శ్రీనివాసులు, కామిశెట్టి సుప్రియ, డాక్టర్ నల్లపోతుల కాత్య, యల్లనూరు జ్యోత్స్న, ఎం.తులశమ్మ, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా బి.రాజశేఖర్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో కాశీగా పిలవడే ఈ ఆలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. తాను రామేశ్వరంలో పుట్టానని, తన రాజకీయ అరంగేట్రం ఇక్కడే ప్రారంభమైందన్నారు. ఈ ఆలయంలోనే తాను పెళ్లి చేసుకున్నానని తెలిపారు. దైవ అనుగ్రం ఉంటేనే భగవంతునికి సేవ చేసే భాగ్యం లభిస్తుందని తెలిపారు. ఎంతో ప్రాముఖ్యత గల ఈ ఆలయ అభివృద్ధి కోసం తాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రూ.10 కోట్లు కావాలని ప్రతిపాదించగా.. రూ.8.50 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల అనంతరం హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు, ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాకారోత్సవ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. తాను ఆలయాలాభివృద్ధికి సహకరిస్తానని, భక్తులు కూడా పాలుపంచుకోవాలని కోరారు. రాజారెడ్డి ఆలయంలో జరిగే ప్రతి వేడుకలో పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లె ఝాన్సీరాణి మాట్లాడుతూ శివుని దయ ఉంటేనే ఆయనకు సేవ చేసే అదృష్టం లభిస్తుందని తెలిపారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్ మార్తల రాజారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో తనకు ఈ పదవి లభించిందని చెప్పారు. ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు, కార్తీక మాస ఉత్సవాలు, శివరాత్రి వేడుకలను భక్తులు, దాతల సహకారంతో మరింత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నూతన కమిటీ సభ్యులు పూలమాల, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ నరసింహాసింగ్, ఈఓ నరసయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, ఆలయ మాజీ చైర్మన్ పల్లేటి శంకర్ రెడ్డి, తొగటవీరక్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, డాక్టర్ సోమా లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు. నూతన ఆలయ కమిటీ సభ్యులకు వీహెచ్‌పీ నాయకులు, పుర ప్రముఖులు శాలువా కప్పి సత్కరించారు.

మూడు సచివాలయాలు ప్రారంభం

సోములవారిపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించి నూతనంగా నిర్మించిన 1, 2, 4 సచివాలయాల భవనాలను ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ మోపూరి ప్రశాంతితో కలసి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శనివారం ప్రారంభించారు. ఒక్కో సచివాలయాన్ని రూ.43.60 లక్షలతో నిర్మించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద, ఎంపీటీసీలు గోటూరు బాలగురమ్మ, పల్లా లక్ష్మీదేవి, మహబూబ్‌బాషా, సుభాష్ చంద్రబోస్, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్, న్యాయవాది జీవీ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి హరి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోటూరు వెంకటేష్, ఉమ్మడి శెట్టి సుబ్బయ్య, బెజవాడ పెద్దవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లే కీలకం: ఎన్నికల్లో బూత్ కన్వీనర్ల పాత్రే కీలకమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక రాస్తా హోటల్‌లో ప్రొద్దుటూరు మండల పరిధిలోని బూత్ కన్వీనర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్ చాలా సులభతరం చేశారన్నారు. సచివాలయ వ్యవస్థతో ఎన్నికల ప్రక్రియ సులభతరం అయిందన్నారు. నియోజకవర్గంలో 2 లక్షల 47 వేల ఓట్లను 82 సచివాలయాలకు అనుసంధానం అయ్యాయని, అలాగే 93వేల గృహాలకు సంబంధించి ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, ఇంటింటికి వెళ్లి ఈ విషయాన్ని వివరించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రరెడ్డి, మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

నవరత్నాలతో అందరి జీవితాల్లో వెలుగు

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు : అధికారంలోకి రాగానే నవరత్నాలు పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు పట్టణంలోని ఇందిరిరమ్మ కాలనీలో శనివారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలోని ఇంటింటికి తిరిగి వైఎస్సార్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ధిని కాలనీ వాసులకు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఇందిరమ్మ కాలనీ కట్టించారని గుర్తు చేశారు. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించామన్నారు. కాలనీలో రూ.1.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మించామని తెలిపారు. ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధి నీటిని కాలనీ వాసులకు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ కాలనీలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని కాలనీ వాసులు అడుగగా త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేస్తామని నాగిరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గౌసియా, వార్డు ఇన్‌చార్జి షాషా, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, నాయకులు ఇడగొట్టు శేషు, చొక్కం శివ, రామదాసు, ముజాఫర్, ఖాదర్, పిల్లి నాగయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు: మండలంలోని మూడిండ్లపల్లె గ్రామ సర్పంచ్ మంచాల రాజగోపాల్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి శనివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, గోపిరెడ్డి ఓబుళరెడ్డి, మంచాల ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

రాజుపాళెం: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందుతోందని, తిరిగి రెండో సారి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సోమాపురం, వెంగళాయపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం ఆయనతోపాటు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సోమాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆంజనేయులు ఆరోగ్యం బాగలేక పోవడంతో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొడ్డి సుబ్బరాయుడు సూచన మేరకు ఆంజనేయులు కుటుంబానికి రూ.50 వేలు నగదు కిరణ్‌మార్‌రెడ్డి అందించారు. వెంగళాయపల్లె గ్రామంలో అవ్వకు నెలనెలా రూ.2 వేలు తాను ఇస్తానని కిరణ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీలో రామాలయ నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, అంకిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, గురుమోహన్, గుర్రప్ప, ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, గౌతమ్ రెడ్డి, ఎంపీటీసీ శివనాగిరెడ్డి, రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం


శ్రీ వీరభద్రస్వామి స్వామి ఊరేగింపులో పాల్గొన్న ఎంపీపీ, ఆలయ చైర్మన్


హంస వాహనంపై స్వామి ఊరేగింపులో పాల్గొన్న ఈశ్వరీదేవిమఠం మఠాధిపతి శ్రీ వీరశివకుమారస్వామి

చాపాడు: జిల్లాలో ముఖ్య పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థాన సన్నిధిలో శనివారం సాయంత్రం నుంచి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. మొదటి సారిగా ఈ ఏడాది మహా శివరాత్రికి ముందు బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు నిత్యాపాసన, బలిహారణ గణపతి వాహనం, వల్లీ దేవసేన సుబ్రమణ్యేశ్వరస్వామి, ఛండీశ్వర స్వామి, శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామిని హంస వాహనం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠంకు చెందిన జగన్మాత శ్రీ ఈశ్వరీదేవిమఠం మఠాధిపతి శ్రీ వీరశివకుమార స్వామి, చాపాడు మండల అధ్యక్షులు తెలిదేల లక్ష్మయ్య, ఆలయ చైర్మన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు నరేంద్ర శర్మ, భరత్‌శర్మ, గోవింద స్వామిలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఊరేగింపులో పలు భజన బృందాలు నృత్యాలు చేయగా, వాయిద్యాలు ఆకట్టుకోగా పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం భూత వాహనం ఉత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు.

నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి


నరసాపురం మోడల్ పాఠశాల ప్రహరీ, ఆర్చీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

కాశినాయన : నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు, సమాజ నిర్దేశకులు అని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నరసాపురం ఏపీ మోడల్ పాఠశాలలో రూ.42 లక్షలతో నిర్మించిన ప్రహరీ, ఆర్చీని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, సమగ్రశిక్ష అభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మోడల్ పాఠశాలకు ప్రహరీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఆ విషయాన్ని స్థానిక నాయకులు, పాఠశాల ప్రిన్సిపల్ తన దృష్టికి తీసుకురావడంతో నిధులు కేటాయించి ప్రహరీ నిర్మించామన్నారు. అనంతరం నరసాపురం గ్రామానికి చెందిన పురోహితుడు శర్మ ఇటీవల అనారోగ్యంగా మరణించాడు. ఆయన సతీమణికి దేవదాయశాఖ నుండి పూజారిగా ఏర్పాటు చేయించి ప్రభుత్వ ఉత్తర్వులను ఆమెకు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, రిటైర్డ్ డీఎంహెచ్‌ఓ మార్కారెడ్డి, బద్వేలు మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, ఈఈ చంద్రశేఖర్, ఎంఈఓ నిర్మల, ప్రిన్సిపల్ సౌజన్య, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమలో వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీ బెస్ట్


మాట్లాడుతున్న వైవీయూ వీసీ చింతా సుధాకర్

ప్రొద్దుటూరు : రాలయసీమ ఇంజినీరింగ్ కాలేజీల్లో వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీ బెస్ట్ అని యోగివేమన యూనివర్సిటీ వైస్‌చాన్సలర్, ప్రొఫెసర్ డాక్టర్ చింతా సుధాకర్ తెలిపారు. శనివారం స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో 'సూపర్‌కంప్యూటర్ ఇన్ హ్యాండ్ కరెంట్ అండ్ ఫ్యూచర్ ట్రెండ్స్ ఇన్ మొబైల్ ఎస్‌ఎంసీ' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.నాగరాజు మాట్లాడుతూ కళాశాలలోని ప్రతిభాగంలో వర్క్‌షాప్, ట్రైనింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ బీపీ సంతోష్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.షఫివుల్లా బాషా, కళాశాల డీఎస్ ప్రొఫెసర్ కేవీ రమణయ్య, సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.జయచంద్రరెడ్డి, ఎస్‌వీబీడీఏ సంస్థలో సీనియర్ ఎస్‌ఓసీ ఆర్కిటెక్‌గా పని చేస్తున్న పూర్వ విద్యార్థి డాక్టర్ బి.కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

ప్రొద్దుటూరు క్రైం : ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని అర్బన్ వైద్యాధికారి నజీర్ బాషా తెలిపారు. ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఎస్‌వీపీ పాఠశాల నుంచి గాంధీ రోడ్డు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎం రాధాదేవి, రాజేశ్వరి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు: స్థానిక పీహెచ్‌సీలో శనివారం ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు పల్స్‌పోలియోపై అవగాహన కల్పించారు. డాక్టర్లు సురేష్ బాబు, వికసిత, చంద్రమౌళి, హెల్త్ సూపర్‌వైజర్లు రాంగోపాల్, సువర్ణ, విజయకుమారి పాల్గొన్నారు.

చాపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సీహెచ్‌ఓ మహదేవయ్య, ఆశా నోడల్ అధికారి సుకన్య, సూపర్‌వైజర్లు బాబులీరెడ్డి, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన: మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

ఎమ్మెల్యే డాక్టర్ సుధ


చెన్నంపల్లె మిట్టలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 27, 28వ వార్డులలో గల చెన్నంపల్లె మిట్ట, ప్రగతినగర్‌లలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా శ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శులు పోలిరెడ్డి, యద్దారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు రమాదేవి, దుద్దుకూరు సత్యం, ఓబుల్ రెడ్డి, పుత్తా మహేష్, రామ్మోహన్, చెన్నకృష్ణారెడ్డి, శివయ్య, నారాయణరెడ్డి, చెన్నయ్య, ఓబులేసు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించండి

పోరుమామిళ్ల : రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలన్నా, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు చేరాలన్నా జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండాలని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, యువనేత డీసీ ఆదిత్యరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రంగసముద్రం పంచాయతీ టైలర్స్‌కాలనీ, మహబూబ్‌నగర్, బొమ్మలాటకాలనీలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు రెండు బృందాలుగా ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారని, ప్రతి ఇంటికి మేలు చేశారని, మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయితే ఇంతకన్నా మరింత ప్రయోజనాలు అందిస్తారన్నారు. ప్రచారంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజేష్‌బాష, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, సర్పంచులు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, కల్లూరి రమణారెడ్డి, ఉపసర్పంచులు రుద్రవరం ప్రసాద్, రాళ్లపల్లె రవికుమార్, రాళ్లపల్లె నరసింహులు, మండల కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీలు మహబూబ్‌పీరా, ఇస్మాక్, వార్డు మెంబర్స్ మస్తాన్, దాదాపీర్, మానవహక్కుల రాష్ట్ర నేత గంగన్న, విద్యార్థి నాయకుడు చాపాటి సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు


మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరమణ

బద్వేలు అర్బన్ : మహాశివరాత్రి సందర్భంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో గల శైవక్షేత్రాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని ఆర్డీఓ ఆకుల వెంకటరమణ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీసులు, అటవీశాఖ, ఎక్సైజ్‌శాఖ, వైద్యశాఖ అధికారులతో మైదుకూరు డీఎస్పీ ఎస్.ఆర్.వంశీధర్‌గౌడ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల విధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట


హోమంలో పాల్గొన్న భక్తులు

బద్వేలు అర్బన్ : పట్టణంలోని అమ్మవారిశాల వీధి, కాపువీధి, దర్గావీధి కూడలిలో వెలసిన సత్యమ్మతల్లి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సత్యమ్మతల్లి, లక్ష్మీదేవి, ఆంజనేయ స్వామి, పోతురాజు ఉత్సవ విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ప్రాణప్రతిష్ట సందర్భంగా గణపతిహోమం, రుద్రహోమం, నవగ్రహ హోమం నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గానుగపెంట సమత, ఇన్‌చార్జి రమేష్‌బాబు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వజ్రాల వెంకటస్వామి, సుదర్శన్ రెడ్డి, గంగాధర్, మురళీకృష్ణ, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నేను టీడీపీలో చేరలేదు'


మాట్లాడుతున్న గురు ప్రసాద్

మైదుకూరు: తాను టీడీపీలో చేరలేదని మైదుకూరు మండల గల్లావాండ్లపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త తూముల గురు ప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం గల్లావాండ్లపల్లెకు చెందిన పలువురిని టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీలో చేర్చుకున్నారని గురు ప్రసాద్ తెలిపారు. ఆ కార్యక్రమం తన ఇంటి పక్కనే జరుగుతుండగా పరిచయస్తులతో మాట్లాడేందుకు వెళుతున్న తనను వారు లాగి టీడీపీ కండువా వేయించి ఫొటో తీశారని వివరించారు. ఆ ఫొటో సామాజిక మాధ్యమాల్లో రావడంతో తాను వివరణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.

వైభవంగా శోభాయాత్ర


శోభాయాత్రలో రామసేవకులు

ప్రొద్దుటూరు కల్చరల్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రామసేవకులు శివాలయం నుంచి టూటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయం వరకు వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట జరిగి మండల దీక్ష (40 రోజులు) అయిన సందర్భంగా ఈ శోభాయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగార్జునరావు, మారెళ్ల మల్లికార్జునరావు, నగర కార్యదర్శి నాగమునిరెడ్డి, చలపతి, మార్కండేయ, మురళి, లక్ష్మీనారాయణ, రామసేవకులు దళమందం బాబు, శివారెడ్డి, శివరాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం


ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దేవదాయ ఇన్‌స్పెక్టర్

బద్వేలు అర్బన్ : స్థానిక నెల్లూరు రోడ్డులోని గోవిందయ్య మఠం కొండావధూత ఆశ్రమం ఆవరణలో గల శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. రాజంపేట దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ చాపల శివయ్య నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్‌గా బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, సభ్యులుగా కె.వెంకట నారాయణ రెడ్డి, జె.శ్రీధర్, జి.సుభద్రమ్మ, పి.సరస్వతి, వి.వరలక్ష్మి, జి.మల్లేశ్వరిలతో పాటు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఎం.రమేష్ శర్మలు ప్రమాణ స్వీకారం చేశారు.